# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 25-యేసు 5,000 మందిని పోషించుట

(JESUS FEEDS 5,000 PEOPLE)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి Bible Stories for Children to Read and Color

## 25-యేసు 5,000 మందిని పోషించుట

(JESUS FEEDS 5,000 PEOPLE)



## *25-యేసు 5,000 మందిని పోషించుట* (JESUS FEEDS 5,000 PEOPLE)

*యోహాను 6:1-13*

ఏవిధమైన ఆహారపు దుకాణాలుగాని, భోజన వసతులు లేని ఒక సుదూరమైన స్థలమునకు 5,000మందికి పైగా పురుషులు స్త్రీలు మరియ పిల్లలు యేసును వెంబడించిరి. వారు యేసుగూర్చి ఇంకా తెలుసుకోవాలనుకున్నారు. వారందరు బహుగా ఆకలితో ఉన్నారు. వారు ఎటువంటి భోజనము చేసియుండలేదు. ఐదు బార్లీ రొట్టెలు రెండు చిన్న చేపలు కలిగిన ఒక బాలుడు అక్కడ ఉన్నాడు. ఆ కొద్ది ఆహారము అక్కడ ఉన్నవారందరికి సరిపోతుందని మీరు అనుకొనుచున్నారా? యేసు ఆ రొట్టెలను మరియు చేపలను తీసికొని ప్రార్థించి వాటిని విరచి ముక్కలు చేసి ఆముక్కలను ప్రజలకు పంచమని తన అనుచరులకు వాటిని ఇచ్చెను. యేసు తన మహిమతో ఆ రొట్టెలను చేపలను అక్కడఉన్నవారందరికి సరిపోవు విధముగా వాటిని వృద్ధిచేసెను. ఇంకు 12 గంపలు మిగిలెను.

ప్రార్థన

ప్రభువైన దేవా! పరలోకపు తండ్రీ! మమ్ములను ఆశీర్వదించండి, మీ మంచితనమునుండి మా ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా సమస్త దీవెనలను మాకు అనుగ్రహించుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

లూకా 11:3

"మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము."

# చీమలు



చీమలు ద్వారా మనము చాలా నేర్చుకొనగలము. అవి ఎంతో కష్టపడి పని చేయుచూ ఒకదానికొకటి సహాయపడుచూ తమకు ఉన్నదానిని ఇతరులతో పంచుకొనుచుండును. నేలమీద పడిన ఆహారముకొరకు అనేక చీమలు మూగియుండుటను ఎప్పుడైనా చూచియున్నారా? ప్రతి ఒక్క చీమకూడా ఆహార కణమును అందుకొని ఒకదానితో ఒకటి పంచుకొనుచుండును.

యేసు చెప్పుచున్న మాటలను వినుటకు మూగియున్న 5000మంది ప్రజలు ఈ చీమలకు సాదృశ్యముగా ఉన్నారు. యేసు చెప్పుచున్న మాటలు ఎంతో ప్రాముఖ్యమైనవని వారు ఎరిగియున్నారు. వారు ఆ మాటలయందు ఎంతో లక్ష్యముంచి తమకు ఆహారమును కొని తెచ్చుకొనవలెనన్న విషయమును కూడా మర్చిపోయిరి. ఈ విషయమును గమనించిన యేసు వారియెడల ఎంతో కనికరము చూపాడు. ఆయన వారికి మొదట వాక్యమును పంచి ఆ తదుపరి సాయంకాలవిందును ఇచ్చాడు.



కీర్తనలు 145:15,16

15 యెహోవా, జీవిస్తున్న సకల ప్రాణులూ వాటి
ఆహారం కోసం నీవైపు చూస్తాయి. సకాలంలో
నీవు వాటికి ఆహారం యిస్తావు.
16 యెహోవా, నీవు నీ గుప్పిడి విప్పి, జీవిస్తున్న
సకల ప్రాణులకూ వాటికి కావాల్సినవన్నీ యిస్తావు.



Translated by CLCI Bible College - Nidubrolu